# తెలుగు ప్రజలకు సంక్రాంతి కానుక వందే భారత్ ఎక్స్‌ప్రెస్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు ప్రజలకు సంక్రాంతి కానుకగా వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తున్నారని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లోను మాట్లాడుతూ సంక్రాంతి రోజున ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి విశాఖపట్నం వరకు వెళ్లే వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైస్ ను తోపాటు తాను పాల్గొంటానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టే సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ వందే భారత్ తో పాటు మరికొన్ని ట్రైన్లు ప్రారంభమైత్తు ఉన్నాయని తెలిపారు. ఈ రైలులో ఆత్మ నిర్భర్భారత్ పథకం కింద అత్యాధునికంగా సొంత టెక్నాలజీతో అధునిక సౌకర్యాలతో రూమ్ రూపొందించడం జరిగిందని ఇది సూపర్ ఫాస్ట్ గా ప్రయాణిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఇలాంటి ఐదు ట్రైన్లు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇది సికింద్రాబాద్ నుండి ...

### కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం వరకు వెళుతుందని పేర్కొన్నారు. వందే భారత్ ఎక్స్ప్రెస్ తెలుగు ప్రజలకు భారత ప్రధాని సంక్రాంతి కానుకగా అందిస్తున్నారని అభివర్ణించారు కేంద్ర ప్రభుత్వం తరఫున ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఇప్పటికే రెండు విడతల్లో 1,60,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ వసతి కల్పించిన ఘనత కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు మూడో విడత ఈనెల 20వ తేదీన ఉద్యోగ భృతి నోటిఫికేషన్ పడుతుందని ఆయన తెలిపారు విడుదలవారీగా 2023 ఆగస్టు 20వ తేదీ లోపు 10 లక్షల ఉద్యోగాలను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నిరుద్యోగులకు వసతి కల్పిస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత పొందిన వారికి భారత ప్రధాని వర్చువల్ గా సర్టిఫికెట్లు అందజేస్తారని స్వయంగా తనతో పాటు కేంద్ర మంత్రి కౌశల్ కిషోర్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



ఈనాడు

# 16 నుంచి వందేభారత్ రెగ్యులర్ సర్వీసులు

- నేటి నుంచి బుకింగ్ ప్రారంభం
- వారానికి 6 రోజులు అందుబాటులో రైలు సేవలు



ఈనాడు, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల మధ్య వందేభారత్ రెగ్యులర్ సర్వీసు ఈనెల 16 నుంచి ప్రారంభమవుతుందని.. ప్రయాణాలకు సంబంధించిన బుకింగ్‌లు 14 నుంచి మొదలవుతాయని దక్షిణమధ్య రైల్వే శుక్రవారం ప్రకటించింది. ఈనెల 15న సికింద్రాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఈ రైలును ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ - విశాఖపట్నం మార్గంలో ఆదివారం మినహా వారానికి 6 రోజులు రైలు నడవనుంది. విశాఖపట్నం-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 5.45కు బయలుదేరి... మధ్యాహ్నం 2.15కు సికింద్రాబాద్ చేరుకుంటుంది. సికింద్రాబాద్ - విశాఖపట్నం రైలు సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి, రాత్రి 11.30కి విశాఖపట్నం వస్తుంది. ఈ రైలుకు రాజమండ్రి, విజయవాడ, ఖమ్మం, వరంగల్ స్టేషన్లలో హాల్టు ఉంటుంది. ఈ రైలుకు 14 ఏసీ చైర్‌కార్ కోచ్‌లు, రెండు ఎగ్జిక్యూటివ్ ఏసీ చైర్‌కార్ కోచ్‌లు అనుసంధానం చేశారు. ఈ రైలులో 1128 మంది ప్రయాణం చేయవచ్చు. సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య వేగంగా ప్రయాణించేందుకు వీలవుతుంది.

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం...

వందేభారత్ రైలుకు విలాసవంతమైన సౌకర్యాలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైల్వేశాఖ జోడించింది. ఆటోమెటిక్ స్లైడింగ్ డోర్స్, సౌకర్యవంతమైన కుర్చీలు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో చుట్టూ తిరిగే సీట్లు ఉన్నాయి. ఎమర్జెన్సీ అలార్మ్ సౌకర్యం, అవసరమైనప్పుడు క్రూతో మాట్లాడేలా ఏర్పాటు చేసింది. సురక్షితమైన ప్రయాణం, భద్రత కోసం అన్ని కోచ్‌లలో సీసీ కెమెరాలున్నాయి.

### తొలిరోజు 21 స్టేషన్లలో హాల్టు

రైలు ప్రారంభమయ్యే తొలిరోజు(జనవరి15)న 21 స్టేషన్లలో వందేభారత్ రైలు ఆగుతుంది. ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించనుండగా సికింద్రాబాద్ స్టేషన్లో జరిగే కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్ ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. తొలిరోజు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి చర్లపల్లి, భువనగిరి, జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, నూజివీడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపూడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతూ విశాఖపట్నం చేరుకుంటుంది.

### టైం టేబుల్ ఇలా..

**రైలు నంబరు 20834**

సికింద్రాబాద్- విశాఖపట్నం

| స్టేషన్ | వచ్చే సమయం | వెళ్లే సమయం |
|---|---|---|
| సికింద్రాబాద్ | - | మ.3.00 గంటలు |
| వరంగల్ | సా. 4.35 | 4.36 |
| ఖమ్మం | 5.45 | 5.46 |
| విజయవాడ | రా.7.00 | 7.05 |
| రాజమండ్రి | 8.58 | 9.00 |
| విశాఖపట్నం | 11.30 | - |

**రైలునంబరు: 20833**

విశాఖపట్నం – సికింద్రాబాద్

| స్టేషన్ | వచ్చే సమయం | వెళ్లే సమయం |
|---|---|---|
| విశాఖపట్నం | - | ఉ.5.45 గంటలు |
| రాజమండ్రి | 7.55 | 7.57 |
| విజయవాడ | 10.00 | 10.05 |
| ఖమ్మం | 11.00 | 11.01 |
| వరంగల్ | మ.12.05 | 12.06 |
| సికింద్రాబాద్ | 2.15 | - |